**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల,సిద్దిపేట   మంగళవారం 8 ఏప్రిల్ 2025   పేజీలు : 5   వేల : 2.00


## రాజీవ్ యువ వికాసం

## వారం రోజులే గడువు




రేవంత్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన రాజీవ్ యువ వికాసం పథకానికి ఇప్పటివరకు 9 లక్షల దరఖాస్తులు వచ్చాయని అధికారులు వెల్లడించారు. వారం రోజుల్లో గడువు ముగియనుండగా మొత్తంగా 20 లక్షల అప్లికేషన్లు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.మే 31లోగా అర్హులను స్క్రీనింగ్ చేసి కలెక్టర్ల ఆమోదానికి అధికారులు పంపనున్నారు. జూన్ 2న అర్హులకు రుణాలు మంజూరు చేయనున్నారు. లబ్ధిదారులకు గరిష్టంగా రూ.4 లక్షల సాయం అందనుంది.

## ఎఫ్టీఎల్ నిర్ధారణకు యాప్

## హైడ్రా కమిషనర్ ఏవీ.రంగనాథ్




నగరంలో చెరువుల ఎఫ్టీఎల్ నిర్ధారణ పూర్తి అయితే చాలా సమస్యలకు పరిష్కారం చూపినట్టవుతుందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. ఈ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంబంధిత శాఖల నుంచి సేకరించిన సమాచారంతో పాటు.. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఎఫ్టీఎల్ నిర్ధారిస్తున్న వేళ ప్రజల అభ్యంతరాలను కూడా స్వీకరించాలన్నారు. ఎఫ్టీఎల్ నిర్ధారణకు ఉద్దేశించి రూపొందిస్తున్న లేక్ ఎన్యూమరేషన్ యాప్ లో అభ్యంతరాలు చెప్పడానికి ప్రత్యేక కాలమ్‌ను పెట్టాలన్నారు. సోమవారం హైడ్రా ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఇదే అంశంపై ఎక్కువ మొత్తంలో వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఏవీ రంగనాథ్‌గారు ఎఫ్టీఎల్ నిర్ధారణ ప్రాధాన్యతను వివరించారు. చెరువుల్లో ఓ వైపు నుంచి మట్టిని నింపడంతోపాటు మురుగు నీరు నిరంతరంగా వచ్చి చేరడంతో ఎఫ్టీఎల్ పరిధులు మారిపోతున్న నేపథ్యంలో ఎఫ్టీఎల్ నిర్ధారణ వేగంగా జరగాల్సి ఉందన్నారు. గ్రామ, రెవెన్యూ, హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, ఇరిగేషన్, సర్వే ఆఫ్ ఇండియా రికార్డులతో పాటు.. ఎన్ ఆర్ ఎస్ సీ శాటిలైట్ ఇమేజీలతో ఎఫ్టీఎల్ నిర్ధారణ జరుగుతోందన్నారు. ప్రత్యేకంగా ఒక నిపుణుల కమిటీని కూడా వేసి.. ఎలాంటి అపోహలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు ఫిర్యాదుదారులకు వివరించారు. అలాగే పలు కాలనీల మధ్య రహదారులకు ఆటంకాలు కలిగించడం, పాత లే ఔట్ల హద్దులను పట్టించుకోకుండా కబ్జా చేయడం, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను ప్లాట్లుగా చేసి అమ్మేయడం వంటి ఫిర్యాదులు అందాయి. సోమవారం హైడ్రా ప్రజావాణికి మొత్తం 57 ఫిర్యాదులందాయి. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌గారు నేరుగా స్వీకరించి సంబంధిత అధికారులకు వాటి పరిష్కార బాధ్యతలను అప్పగించారు.

## రాములవారి పట్టాభిషేకం

## కేంద్రమంత్రి బండిసంజయ్ హాజరు



బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఇల్లందకుంట రామాలయంలో రాములవారి పట్టాభిషేకం నిర్వహించారు. కేంద్రమంత్రి బండిసంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.అనంతరం పల్లకి సేవలో పాల్గొన్నారు. పట్టాభిషేకం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఆయనతో స్వర్ణ పుష్పాల అర్చన చేయించారు. పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొన్న మంత్రికి దేవస్థానం ఈవో కే సుధాకర్, అర్చకులు స్వామివారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అల్పపీడనం ఎఫెక్ట్

## రానున్న 4 రోజుల పాటు తెలుగు రాష్ట్రాలో వర్షాలు



తెలుగు రాష్ట్రాల్లో రాబోయే నాలుగు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. బంగాళాఖాతంలో మంగళవారం అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ,దీని ప్రభావంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో వానలు పడనున్నట్లు తెలిపింది. ఆంధ్రప్రదేశల్ లో రానున్న 4 రోజుల పాటు.. పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది.ఇక, తెలంగాణలోనూ కొన్ని ప్రాంతాల్లో ఇవాల్టి నుంచి మూడు రోజుల పాటు మోస్తరు వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో వానలు పడే అవకాశం ఉందని పేర్కొంది. అయితే, కొన్ని చోట్ల మాత్రం ఎండలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెప్పింది.


మన వార్త దినపత్రిక పక్షాన దెబ్బట్టి రాజలక్ష్మి శ్రీనివాస్ గార్లకు

వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు






మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

epaper

చదవడానికా QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA


## తెలంగాణ ఉద్యమంలో గద్దర్

## పాటదే ముఖ్యపాత్ర : వెన్నెల




తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమంలో గద్దర్ పాటే ముఖ్య పాత్ర పోషించిందని, ఆయన గళంతో ఉద్యమానికి ఊపిరి పోశారని సాంస్కృతిక సారథి చైర్మన్, గద్దర్ కూతురు వెన్నెల అన్నారు. అణగారినవర్గాల్లో వెలుగు నింపడానికి గద్దర్ తన జీవితాన్నే అంకితం చేశారన్నారు. సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్‌లో గద్దర్ స్మృతివనం నిర్మాణానికి తెలంగాణ ఉద్యమకారుడు గాదె ఇన్నయ్య, గద్దర్ గళం ఫౌండర్ కొల్లూరి సత్తయ్యతో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో గద్దర్ పాత్ర ఎప్పటికీ మరువలేమని, తెలంగాణ అస్తిత్వం కోసం చివరి వరకు పోరాడారని గుర్తు చేశారు. ఆయన గొప్పతనాన్ని చాటిచెప్పేలా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. అనంతరం గద్దర్ విగ్రహం వద్ద నివాళి అర్పించారు. కార్యక్రమంలో రచయిత పసునూరి రవీందర్, మాజీ కౌన్సిలర్ భరత్, రవి, శ్రీను, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ ఈఓ కె. వినోద్ కి ఉద్యోగుల యూనియన్ చే ఘన సన్మానం



**వేములవాడ , ఏప్రిల్ 07 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):**
రాజన్న ఆలయంలో శ్రీ రామనవమి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా పూర్తి అయిన సందర్భంగా సోమవారం రోజు ఆలయ ఉద్యోగుల యూనియన్ తరుపున ఆలయ ఈఓ కె. వినోద్ కి శాలువలతో సత్కరించి అభినందనలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏ ఈ ఓ లు శ్రీమతి, జయకుమారి,శ్రవణ్ కుమార్,అశోక్,పర్యవేక్షకులు వరి నరసయ్య,శ్రీకాంత్,సీనియర్ అసిస్టెంట్ లు పురాణం వంశీ బొడుసు మహేష్ ,లత దేవి,మమత లతో పాటుగా ప్రధాన అర్చకులు మామిడిపల్లి రాములు,చంద్రగిరి శరత్ గోపన్నగారి రఘు గౌతమ్ ,కూరగాయల శ్రీనివాస్ మరియు సుశీల్ పెంట శ్రీనివాస్, తదిరులు పాల్గొన్నారు.

## రైలు పట్టాలపై గుర్తుతెలియని శవం లభ్యం



**-కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న రైల్వే పోలీసులు...**
**చిన్న శంకరంపేట (మన వార్తా ప్రతినిధి రాచర్ల నరేందర్) ఏప్రిల్ 7**
చిన్నశంకరంపేట మండలం కామారం తండా 226 రైల్వే గేట్ సమీపంలో రైల్వే ట్రాక్ పై ముక్కలు ముక్కలుగా శవం పడిఉన్న విషయాన్ని స్థానిక స్టేషన్ మాస్టర్ పోలీసులకు సమాచారం అందించడంతో విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు, ఎలాంటి ఆనవాలు దొరకకపోవడంతో పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు కామారెడ్డి ఆసుపత్రికి తరలించారు, అనంతరం రైల్వే పోలీస్ కానిస్టేబుల్ హనుమాన్లు మాట్లాడుతూ రైలు పట్టాలపై శవం పడి ఉన్నదని సమాచారం రావడంతో సంఘటన స్థలానికి చేరుకోవడం జరిగింది అని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించడం జరుగుతుందని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు,

## మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్



**నిజాంపేట(మన వార్త ప్రతినిధి రాచర్ల నరేందర్)ఏప్రిల్ 7**
దళారులను నమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే వడ్లను విక్రయించాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. నిజాంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ (కె) గ్రామంలో సోమవారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమ కోసం నిరంతరం కృషి చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు.గతంలో సన్నవరి ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇచ్చిన ఘనత మాదే అన్నారు.10 ఏళ్లలో బిఆర్ఎస్ పార్టీ చేయని అభివృద్ధి ఏడాదిలోనే చేసి చూపించామన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోద్దని రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ డబ్బులు కూడా తొందరలోనే ఇవ్వడం జరుగుతుందని, కాబట్టి దళారులను నమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యం విక్రయించాలన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2320, బ్రిగేడు ధాన్యానికి 2300 మద్దతు ధర కేటాయించడం జరిగిందని రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాసరావు, ఇన్చార్జ్ తహసిల్దార్ రమ్యశ్రీ, ఎంపీడీవో రాజిరెడ్డి,మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి, ఏపిఎంరాములు,తాజా మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు,సత్యనారాయణ రెడ్డి, తాజామాజీ సర్పంచ్ అమర సేనా రెడ్డి,మధుసూదన్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి,భాస్కర్ గౌడ్,ముత్యం రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ శేఖర్,పంజా మహేందర్,నసీరుద్దీన్,వెంకటేష్ గౌడ్,లింగం గౌడ్,బాజా రమేష్,రామచంద్రనాయక్,వినోద్ నాయక్,మోహన్ రెడ్డి,కాస రాజేశం, సీసీ లక్ష్మి, జ్యోతి,ఏఈఓ మౌనిక,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పదిర, కొండాపూర్ ఇసుక రీచ్ లు ప్రారంభించాలి..



**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ,.**
**-జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్,.**
**వేములవాడ , ఏప్రిల్ 07 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
పదిర కొండాపూర్ ఇసుక రీచ్ లు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇసుక రీచ్ ల ఏర్పాటు పై అధికారులతో జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, పదిర రీచ్ నుంచి ఇసుక రవాణా కోసం అవసరమైన అనుమతులు అందించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మానేరు నది నూతనంగా గుర్తించిన 6 ఇసుక రీచ్ ల ప్రస్తుత స్థితి గతి పై కలెక్టర్ చర్చించారు. కొండాపూర్ వద్ద ఇసుక కమిటీ సభ్యులు అందించిన నివేదిక ప్రకారం ఒక ఇసుక రీచ్ నుంచి ఇసుక తరలింపుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పదిర ఇసుక రిచ్ ప్రారంభించిన తర్వాత వెంకటాపూర్ ఇసుక రిచ్ నిలుపు దలకు చర్యలు చేపట్టాలని అన్నారు. కొండాపూర్ మధిర ఇసుక రీచ్ ల ప్రారంభించిన తర్వాత మరోసారి సమావేశం నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. వట్టిమలాలో అప్రోచ్ రోడ్ సమస్యపై సంబంధిత మండల తహసిల్దార్ నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. రేపటి నుంచి కొండాపూర్ 1, పదిర ఇసుక రీచ్ ప్రారంభం కావాలని దీనికి సంబంధించిన మంజూరు పత్రాలు జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. సిరిసిల్ల జిల్లాలో నూతనంగా నిర్మించే ప్రభుత్వ ప్రాజెక్టులు, ఇందిరమ్మ ఇండ్ల, పెండింగ్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి ఎక్కడ ఇసుక కొరత రాకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల ఇన్చార్జి ఆర్.డి.ఓ రాధా భాయి,మైనింగ్ అధికారి క్రాంతి కుమార్, జిల్లా పంచాయతీ అధికారి శరిఫుద్దిన్, ప్రోగ్రాం అధికారి టిజిఎండిసి జైపాల్ రెడ్డి, నీటిపారుదల శాఖ అధికారి అమరేందర్ రెడ్డి, సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో చదివే విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరం ప్రారంభం



**-కలెక్టర్ సందీప్ కుమార్...**
**వేములవాడ , ఏప్రిల్ 07 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):**
అంగన్వాడి కేంద్రాల్లో చదివే ప్రతి చిన్నారికి కంటి వైద్య పరీక్షలు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా బ్లైండ్ నెస్ ప్రివెన్షన్ వీక్, అంధత్వ నివారణ వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లోని 06 నెలల నుంచి 06 ఏండ్లలోపు పిల్లలందరికీ కంటి వైద్య పరీక్షలు నిర్వహించే కార్యక్రమాన్ని తంగళ్లపల్లి మండలంలోని బస్వాపూర్ లో సోమవారం ఏర్పాటు చేయగా, ముఖ్య అతిథిగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై ప్రారంభించారు. వైద్య పరీక్షలు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లోని విద్యార్థులకు ప్రణాళిక ప్రకారం కంటి వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఏమైనా లోపాలు గుర్తించిన పిల్లలకు మందులు అందజేయాలని సూచించారు. ఎక్కువ ఇబ్బంది పడే విద్యార్థులకు ప్రభుత్వ దవాఖానల్లో వైద్యం అందించాలని తెలిపారు. రిజిస్టర్ల పరిశీలన, తంగళ్లపల్లి మండలంలోని బస్వాపూర్ లోని ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతం, పాఠాలు బోధిస్తున్న తీరు, విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు. కార్యక్రమాల్లో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, జిల్లా వైద్యాధికారి రజిత, వైద్యులు నయీమాజహా,సంపత్,ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బిడ్డా ఇంట్లో భోజనం చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..



**-అనంతరం తండా వాసులతో సరదాగా నృత్యాలు చేసిన ప్రభుత్వ విప్,**
**వేములవాడ , ఏప్రిల్ 07 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామం జేసేవలాల్ తండా లో గిరిజన బిడ్డ ఇస్లావత్ మధుకర్ ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వయంగా సహపంక్తి భోజనం చేశారు, ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లబ్ధిదారుడి కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సన్నబియ్యం ఎలా ఉన్నాయంటూ కుటుంబ సభ్యులను తండా వాసులను ప్రభుత్వ విప్ అడిగి తెలుసుకున్నారు, దొడ్డు బియ్యం పంపిణీ చేసినపుడు అసలు వాటిని తీసుకునేందుకే ఆసక్తి చూపేవాళ్లం కాదని ఇప్పుడు సన్నబియ్యం ఇవ్వడంతో కుటుంబానికి ఉపయోగంగా ఉంటుందని సంతోషం వ్యక్తం చేశారు, తండా పరిధిలో అనాడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందించిన మంచి నీరు ఇప్పటికి తాగుతున్నమని తెలిపారు, తామంతా ఏప్పటికి కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటామని ఆనందం వ్యక్తం చేశారు.

## ఘనంగా శివపార్వతుల కళ్యాణం



**చిన్న శంకరంపేట(మన వార్త ప్రతినిధి రాచర్ల నరేందర్) ఏప్రిల్ 7**
చిన్న శంకరం పేట మండలం గవ్వల పల్లి గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా, ఘనంగా నిర్వహించారు, ప్రతి సంవత్సరం శ్రీరామనవమి తరువాత రోజు దేవాలయంలో శివపార్తుల కళ్యాణం నిర్వహించడం నాటు నుండి నేటి వరకు ఆనవాయితీగా వస్తుంది, దానిలో భాగంగా నేడు గవ్వల పల్లి గ్రామంలోని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారి కళ్యాణం నిర్వహించారు అనంతరం మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ఒడిబియ్యం సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు, దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు రాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం జరిగిందని. దాతల సహకారంతో దేవాలయాన్ని దినదిన అభివృద్ధి పరచుకోవడం జరుగుతుందని, నాటినుండి వస్తున్న ఆనవాయితీని కొనసాగించడం జరుగుతుందని ఆయన అన్నారు, స్వామివారి కల్యాణానికి అన్నదాన కార్యక్రమానికి సహకారం చేసిన దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు, స్వామి వారి కృప కటాక్షాలతో గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంత ప్రజలంతా, కూడా సుఖ సంతోషాలతో, సుభిక్షంగా, ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో జంగారై సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రామయంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగా నరేందర్, రామ్ రెడ్డి, శేఖర్ రెడ్డి, లింగమూర్తి, సంజీవులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణితో సమస్యలు పరిష్కారం, కలెక్టర్ సందీప్ కుమార్



**మొత్తం 155 దరఖాస్తుల స్వీకరణ,**
**వేములవాడ, ఏప్రిల్ 07 (మన వార్త ప్రతినిధి జాల సురేష్ రెడ్డి)**
ప్రజావాణిలో వచ్చే సమస్యలు పరిష్కరిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. పెండింగ్లో పెట్టవద్దని స్పష్టం చేశారు. మొత్తం 155 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ 51, సిరిసిల్ల మున్సిపల్ 09, డి ఆర్ డి ఏకు 36, మున్సిపల్ కమిషనర్ వేములవాడ కు 4, హౌసింగ్ శాఖ 14, ఉపాధి కల్పన శాఖకు 8, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కు 1, పంచాయతీ రాజ్ శాఖకు 15, విద్యాశాఖకు 12, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ ఎస్పి ఆఫీస్, ఎస్ డీ సీ కి ఒకటి చొప్పున, జిల్లా వైద్యాధికారికి 2 వచ్చాయి.ప్రజావాణిలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డీఆర్డీ ఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ప్రముఖ సంఘ సేవకుడు పరంజ్యోతి



**-చేగుంట**
**(మన వార్త ప్రతినిధి రాచర్ల నరేందర్)**
**-ఏప్రిల్ 7**
చేగుంట మండల కేంద్రానికి చెందిన బక్క శంకర్ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం (5000)ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటానని తనకు తోచిన సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తానని బాధిత కుటుంబ పరంజ్యోతి భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీవాసులు పుర్ర ఆగం, దశరథం, పొట్టి బాబు,ఎర్ర నాగులు, మైసయ్య, డప్పు చంద్రయ్య,దుర్గ, దశరథ, హమాలీ సంఘ సభ్యులు సోమ వెంకటి, ఎల్లం,సిద్ధిరాములు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు


## కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలిగా వెలిశాల జ్యోతి



**ఇల్లంతకుంట ఏప్రిల్ 07 (మన వార్తా ప్రతినిధి బొంగోని రాజు):** ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షురాలిగా ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ గ్రామానికి చెందిన వెలిశాల జ్యోతి-శ్రీనివాస్ ని మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సంధర్భంగా మండల పార్టీ అధ్యక్షులు భూంపల్లి రాఘవరెడ్డి,జిల్లా మహీళ కాంగ్రె స్ అధ్యక్షురాలు కాముని వనిత ఆద్వర్యంలో సోమవారం రోజున జ్యోతి కి నియమాక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నాపై ఎంతో నమ్మకంతో భాద్యత యుతమైన పదవీని అందిచారని,వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం కృషి చేస్తానని,ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని తెలిపారు. నా నియమాకానికి సహకరించిన మండల శాఖ అధ్యక్షులు భూంపల్లి రాఘవరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య-మహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ ఎలుగందల ప్రసాద్,మాజీ ఎంపిపిలు వుట్కూరి వెంకట రమణా రెడ్డి,గుడిసే అయిలయ్య,పసుల వెంకటి,అంతగిరి వినయ్,మండల నాయకులకు,జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యం అమర్ గౌడ్,నేరెల్ల విజయ్,రోషాలు గౌడ్,దోమ్మాటి సంతోష్,లక్ష్మన్ కంది,జంగిటి కొమురయ్య,మల్లయ్య,సరిత,మంజూల

## బండి సంజయ్ కి వినతి పత్రం...

**మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు ఎంద్ర నారాయణ..**



**ఇల్లంతకుంట ఏప్రిల్ 07 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):** ఇల్లంతకుంట మండలం గాలిపల్లి గ్రామంలో పెద్దమ్మ గుడి కాంపౌండ్ మహిళా కమ్యూనిటీ హల్ కోసం నిధులు కేటాయించాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను గాలిపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు ఎంద్ర నారాయణ సంఘం సభ్యుడు కుంభం చంద్ర శేఖర్ సోమవారం రోజున కరీంనగర్ లో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. బండి సంజయ్ మాట్లాడుతూ త్వరలోనే మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు ఎంద్ర నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి మత్స్య పారిశ్రామిక సంఘ సభ్యులు మహిళా సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఐకెపి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు ప్రారంభం



**గజ్వేల్ ఏప్రిల్ 07 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్ధిపేట జిల్లా గజ్వేల్ మండలం గిరి పల్లి, జాలిగామ, అహమ్మదీపూర్ గ్రామాలలో సోమవారం వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం సన్నబడ్లకు 500 బోనస్ ఇస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో ఐకెపి అధికారులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు మొనగారి రాజు,నక్క రాములు గౌడ్, ఉడెం శ్రీనివాస్ రెడ్డి, గుంటుకు శ్రీనివాస్, సుఖేందర్ రెడ్డి, జంగం రమేష్, అజ్గర్, ప్రభాకర్, లింగం కృష్ణ రామచంద్రం తిరుపతి రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అజ్ఞాతం వీడి జన జీవన ప్రవంతిలో కలవండి

**-వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్...**



**వరంగల్ ఏప్రిల్ 07 (మన వార్త ప్రతినిధి):** మావోయిస్టులు అజ్ఞాత వీడి జనజీవన ప్రవంతిలో కలిసి సాధారణ జీవితం గడపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ మావోయిస్టులకు పిలుపునిచ్చారు. గత ఫిబ్రవరి 21వ తారీఖున వరంగల్ పోలీస్ కమిషనర్ ఎదుట లొంగిపోయిన నిషేధిత మావోయిస్టు పార్టీ ఏరియా కమిటీ సభ్యురాలు వంజం కేశే అలియాస్ జెన్నీకి ఆమె పై ప్రభుత్వం ప్రకటించిన నాలుగు లక్షల రివార్డు వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా లొంగిపోయిన మహిళా మావోయిస్టుకి అందజేశారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అడవి బాట పట్టిన మావోయిస్టులు హింసను వదిలి జనం మధ్యలోకి రావాలని, లొంగిపోయిన మావోయిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను అందుకొని మీ కుటుంబాలతో ప్రశాంతంగా కొనసాగించాల్సిందిగా పోలీస్ కమిషనర్ మావోయిస్టులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఏసీపీ లు జితేందర్ రెడ్డి, తిరుమల్, కాజిపేట్ ఇన్స్ స్పెక్టర్ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వివేకానంద విగ్రహానికి 20వేల రూపాయల సహాయం



**ఏప్రిల్ 7 మన వార్త ప్రతినిధి** తలకొండపల్లి మండలం సంఘాయిపల్లి గ్రామంలో స్వామి వివేకానంద విగ్రహం ఏర్పాటుకు సహాయం చెయ్యాలని మాజీ ఎంపీపీ తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్ తో పాటు గ్రామంలోని యువకులు నాయకులు అడగడంతో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి తాజా మాజీ జడ్పీటీసీ తెలంగాణా రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ 20000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఉప్పల వెంకటేష్ చేసిన సహాయానికి గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తో పాటు నాగరాజు గౌడ్ సురేష్ గౌడ్ పాల్గొన్నారు.

### జై బాబు జై భీమ్ జై సంవిధన పాదయాత్ర భైరంపల్లి సిద్ధాపూర్ హరిచంద్ర నాయక్

## తండ లో జోరుగా సాగిన రాజ్యాంగ పరిరక్షణ యాత్ర




**హసన్ పర్తి ఏప్రిల్ 07(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం పేద,బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం యాత్ర యొక్క ముఖ్య ఉద్దేశం. రాజ్యంగ పరిరక్షణ లో భాగంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో వర్ధన్నపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే కే ర్ నాగరాజు ఆదేశాల మేరకు హసన్ పర్తిమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్ర భాగంగా ఈరోజు బైరాన్ పల్లి నుంచి పాదయాత్ర చేసి సిద్దాపురంలో అంబేద్కర్ విగ్రహానికి మరియు గాంధీ విగ్రహానికి పూలమాలవేసి సిహెచ్ తడలో పాదయాత్ర ముగించి న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా హసన్ పర్తి మండల ఇన్చార్జి బంక సరళ మరియు హసన్ పర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గాంధీ అంబెద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారి ఆలోచనలను కాపాడుకుంటూ జై బాపు,జై భీమ్,జై సంవీదాన్ నినాదంతో ఉద్యమిద్దామని భారతదేశ రాజ్యాంగం అమలుకి వచ్చిన నేడు పేద,బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని,ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యం అన్నారు గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ రాజ్యంగాన్నీ అవమానపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీస్తూ అప్రజాస్వామ్య పాలన సాగిస్తుంది,ప్రజల సమాన హక్కులు,సమ న్యాయం కల్పించాల్సిన పాలకులు రాజ్యాంగ%శీ% ఇచ్చిన స్వేచ్ఛను కాలరాస్తున్న తీరు తీవ్ర ఆక్షేపనియంగా ఉంది ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో. బ్లాక్ అధ్యక్షులు తంగేళ్లపల్లి తిరుపతి,లక్ష్మారెడ్డి,జోరుక పూల,రామంచ దయాకర్, బిగుళ్ల సురేష్,వీర సుధాకర్, పల్లె దయాకర్,శ్రీనివాస్ రెడ్డి, మంద రాజు,యుగంధర్, విజయ్. కన్నెబోయిన కుమార్, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ, డివిజన్ నాయకులు, కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబా పూలే జయంతి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి..



**-జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 07 / మన వార్త జిల్లా ప్రతినిధి**

మహనీయుల శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే జయంతి ఉత్సవాలను తేది 11.04.2025 రోజున ఘనంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో శ్రీ మహాత్మ జ్యోతిబా పులే జయంతి ఉత్సవాలు సందర్భంగా వివిధ సంఘ నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ముందుగా వివిధ సంఘాల నాయకుల ద్వారా వారి తెలియజేసిన సలహాలు , సూచనలను స్వీకరించారు. ఈ సమావేశానికి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ మహ నీయుల జయంతి ఉత్సవాలను జిల్లాలో ఏప్రిల్ మాసం ఒక పండుగ వాతావరణంలో నిర్వహించాలని దానికి బి.సి కుల సంఘాలే కాకుండా అన్ని కులాల వారు పాల్గొని జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలన్నారు. ఏప్రిల్ 11న భువనగిరి కేంద్రంలోని శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహం వద్ద శానిటేషన్ , రంగులతో అంగరంగ వైభవంగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తదుపరి రెవెన్యూ అదనపు కలెక్టర్ సంఘ నాయకులకు వివరిస్తూ ప్రభుత్వం నిరుద్యోగ భృతి కింద యువకులకు రాజీవ్ యువ వికాసం పథకం ప్రవేశ పెట్టినందున తమ తమ పరిధిలో తెలియని వారికి పథకం గురించి తెలియజేసి దరఖాస్తు చేయించి ప్రభుత్వం అందించే రాయితీ పొంది ఆర్థికంగా ఎదగాలన్నారు. దరఖాస్తు చేసుకొనుటకు ప్రభుత్వం గడువు ఏప్రిల్ 14 వ తేదీ వరకు పొడిగించినందున్న ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, బి సి సంక్షేమ అధికారి యాదయ్య,షెడ్యూల్డ్ కులాల సంక్షేమ అభివృద్ధి అధికారి వసంత కుమారి, మున్సిపల్ కమిషనర్ రామ లింగం, కుల సంఘ నాయకులు , కార్యాలయ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## ప్రజిజావాణి దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలి



**-వివిధ ప్రాంతాల ప్రజల నుండి 59 అర్జీలను స్వీకరణ..**

**-డిస్పోజ్ చేయాలని అధికారులను ఆదేశించిన జిల్లా రెవెన్యూ వదినకు కలెక్టర్ వీరారెడ్డి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 07 / మన వార్త జిల్లా ప్రతినిధి**

వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 59 అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 38 , మున్సిపాలిటీ 7 , జిల్లా పంచాయతీ శాఖ 7 , వైద్య శాఖ 2 , సర్వే ల్యాండ్స్ , విద్య , వ్యవసాయ , హౌసింగ్ , లీడ్ బ్యాంకు , శాఖలకుఒక్కొకటి చొప్పున వచ్చాయని అన్నారు. అనంతరం మన జిల్లాకు సంబంధించి స్టేట్ ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించి డిస్పోజ్ చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సన్న ధాన్యానికి క్వింటాకు 500 బోనస్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**-ఆవిష్కరించిన జిల్లా రెవెన్యూ వదినకు కలెక్టర్ వీరారెడ్డి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 07 / మన వార్త జిల్లా ప్రతినిధి**

సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ , మార్కెటింగ్ శాఖల ఆధ్వర్యంలో 2024-25 సంవత్సరంలో వరి పంటకు ప్రకటించబడిన కనీస మద్దతు ధర , రైతులు పండించిన సన్న ధాన్యానికి ప్రోత్సాహంగా క్వింటాలకు 500 రూపాయలు బోనస్ వాల్ పోస్టర్ , బ్రోచర్లను రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆధ్వర్యంలో జడ్పీ సీఈఓ శోభరాణి , మార్కెటింగ్ శాఖ అధికారి సబితా , జిల్లా పంచాయతీ అధికారి సునందతో విడుదల చేయడం జరిగింది.

## రైల్వే అండర్ పాస్ రోడ్డు పనులను ప్రారంభించిన ప్రభుత్వ విప్



**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 07 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని స్థానిక రైల్వే అండర్ పాస్ వద్ద బీటీ రోడ్డు పనులను సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ప్రారంభించారు.నిర్మాణం జరుగుతున్న బీటీ రోడ్డు వద్ద కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల , పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు , స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ఆలేరు నుండి కొలనుపాక రోడ్డు వద్ద గత ప్రభుత్వాలు పట్టించుకోకుండా నిలిచిపోయిన అండర్ పాస్ బ్రిడ్జి పనులను ప్రారంభించి ఈ ప్రజా ప్రభత్వంలో పూర్తి చేస్తామన్నారు. దానితో పాటు బీటీ రోడ్డు పనులను కూడా ప్రారంభించారని విప్ తెలిపారు.

## సీకేయం కళాశాలలో టీచింగ్ నాన్ టీచింగ్ ఓడిలను రద్దు చేయాలి



**వరంగల్ ఏప్రిల్ 07(మనవార్త ప్రతినిధి):**వరంగల్ సి కె యం కళాశాలలో ఇటీవల ఓడి మీద వచ్చిన టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ గురించి సీకేఎం కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ కి ఒక వినతి పత్రం ఇవ్వడం జరిగింది కనీసం 200 మంది విద్యార్థులు కూడా లేని సీకేఎం కళాశాలలో ఓడి రెన్యువల్ కు స్వయంగా కళాశాల తరపున అఫీషియల్ లెటర్ ను పేర్లతో సహా గవర్నమెంట్ కు పంపడం ఎంతవరకు కరెక్ట్ అని కళాశాల పూర్వ విద్యార్థులు ఇన్చార్జి ప్రిన్సిపల్ ని కళాశాల యాజమాన్యాన్ని లెటర్ రూపకంగా అడిగినారు వెంటనే అదే కాలేజీ యాజమాన్యం వీరి ఓడీ లను రద్దు చేయమని గవర్నమెంట్ కి అఫీషియల్ లెటర్ ని పంపించాలని పూర్వ విద్యార్థులు డిమాండ్ చేశారు లేనియెడల విద్యార్థి సంఘాలను ఆశ్రయించి ఈ విషయాన్ని మీడియా దృష్టికి మరియు జిల్లా మినిస్టర్, విద్య శాఖ దృష్టికి అలాగే హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి వీరి అక్రమ ఓడీలను రానున్న రోజుల్లో రద్దు చేపించి తగిన బుద్ధి చెప్తామని చేశారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులైన మాస్కుల శివ,వినోద్,చరణ్,ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ




**శంకరపట్నం:ఎప్రిల్ 07(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో నిక్షయ్ పోషణ్ కార్యక్రమంలో భాగంగా టీబీ వ్యాధికి చికిత్స పొందుతున్న 15 మంది పేషెంట్లకు సోమవారం న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేసినట్లు మండల వైద్యాధికారి గొట్టే శ్రావణ్ తెలిపారు.న్యూట్రిషన్ కిట్ లో వేరుశనగ,మైసూర్ పప్పు, కందిపప్పు,పెసరి పప్పు,బియ్యం,పల్లి నూనె వంటి వస్తువులు ఉంటాయని వివరించారు.ఇవే కాకుండా ట్రీట్మెంట్ తీసుకుంటున్న టీబీ పేషెంట్లకు ప్రతినెల రూ.1000 రూపాయలు వారి అకౌంట్లలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు.టీబీ అంటువ్యాధి అని,ఈ వ్యాధి సోకిన వారు ఇతరులకు దూరంగా ఉండాలని క్రమం తప్పకుండా మందులు వాడి క్షయ వ్యాధి నుండి విముక్తి పొందచ్చని వివరించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అభివృద్ధి సంక్షేమం



**-ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం**

**-వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి..**

హనుమకొండ జిల్లా ఏప్రిల్ 07(మనవార్త ప్రతినిధి):వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నడుస్తుందని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ పరిధిలోని కొత్తూర్ బ్రిడ్జి వద్ద చాపల మార్కెట్ వద్ద సుమారు 25 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు, నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ మున్సిపల్ కమీషనర్ తానాజీ స్థానిక కార్పొరేటర్ పోతుల శ్రీమాన్ తో కలిసి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.దశల వారిగా అన్ని డివిజన్ల లో సైడ్ డ్రైన్, సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీ వాసులు ప్రభుత్వానికి సంహరించాలని కోరారు.కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరం చేసే విధంగా కృషి చేస్తామన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు అందిచామని మళ్ళీ నేటి ఇందిరమ్మ ప్రభుత్వంలో త్వరలో అర్హులకు రేషన్ కార్డులను,డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డుల జారికీ ప్రభుత్వం సన్నద్ధం అవుతుందాన్నారు.ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించడానికి సిద్ధంగా ఉందన్నారు.తెలంగాణ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని అన్నారు.అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలి.కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అభివృద్ధి సంక్షేమం అని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి, కోడెపాక గణేష్, సురేష్ బాబు, ముప్పిడి శ్రవణ్, రాజేశ్వరి, అనిత, గుత్తికొండ సురేందర్, శ్రీకాంత్, స్వప్న, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులు విద్యుత్ సమస్యలు పరిష్కరించుకోవడం కోసం కన్స్యూమర్ ఫోరం లో సంప్రదించండి



**-గోపాల చారీ..**

**హసన్ పర్తి ఏప్రిల్ 07(మనవార్త ప్రతినిధి):** విద్యుత్ సమస్యలు తమ సమస్యలు జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న కన్స్యూమర్ ఫోరం ను సందర్శించి సమస్యను పరిష్కరించుకోవచ్చని కమిషన్ చైర్మన్ ఎస్ వి వేణుగోపాల చారి అభిప్రాయ పడ్డారు వినియోగదారులు తమకున్న సమస్యల్ని అధికారులు ఎవరైనా ఇబ్బందుల గురి చేస్తే వినియోగదారుల ఫోరంలో తమ సమస్యలు చెప్పుకోవడానికి ప్రభుత్వం చక్కటి అవకాశాన్ని కల్పించిందని ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ కోరారు హసన్పర్తి మండలం నాగారం సబ్ స్టేషన్ లో జరిగిన లోకల్ కోర్టు లో ఏడిఈ పి అశోక్ అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా పలు గ్రామాల ప్రజలు తమ సమస్యల్ని చైర్మన్ కి విన్నవించుకున్నారు కొన్ని సమస్యల్ని చైర్మన్ అక్కడికక్కడే పరిష్కరించారు ఇంకేమైనా వినియోగదారుల సమస్యలు ఉంటే జిల్లాలో ఉన్నత అధికారుల పరిష్కార వేదికలో సమస్యలు పరిష్కరించుకోవచ్చని ఆయన ఈ లోకల్ కోర్టు ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా సూపరిండెంట్ మధుసూదన్ రావు హాజరయ్యారు ఇంకా ఈ సమావేశంలో కే రమేష్ నెంబర్ టెక్నికల్ రౌతు చరణ్ దాస్ మెంబర్ ఫైనాన్స్ గారు ఎం రామారావు ఇండిపెండెంట్ మెంబర్ గారు హన్మకొండ టౌన్ డి ఈ జీ సాంబ రెడ్డి, హసన్పర్తి ఏడిఈ అశోక్,హసన్పర్తి ఏఈ శిరీష్ కుమార్,చింతగట్టు రూరల్ ఏఈ తరుణ్ కుమార్, చింతగట్టు టౌన్ ఏఈ సత్యనారాయణ, మరియు తదితరులు వినియోగదారులు సిబ్బంది అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

## వినియోగదారులు విద్యుత్ సమస్యలు పరిష్కరించుకోవడం కోసం కన్స్యూమర్ ఫోరం లో సంప్రదించండి



**-గోపాల చారీ..**

**హసన్ పర్తి ఏప్రిల్ 07(మనవార్త ప్రతినిధి):** విద్యుత్ సమస్యలు తమ సమస్యలు జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న కన్స్యూమర్ ఫోరం ను సందర్శించి సమస్యను పరిష్కరించుకోవచ్చని కమిషన్ చైర్మన్ ఎస్ వి వేణుగోపాల చారి అభిప్రాయ పడ్డారు వినియోగదారులు తమకున్న సమస్యల్ని అధికారులు ఎవరైనా ఇబ్బందుల గురి చేస్తే వినియోగదారుల ఫోరంలో తమ సమస్యలు చెప్పుకోవడానికి ప్రభుత్వం చక్కటి అవకాశాన్ని కల్పించిందని ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ కోరారు హసన్పర్తి మండలం నాగారం సబ్ స్టేషన్ లో జరిగిన లోకల్ కోర్టు లో ఏడిఈ పి అశోక్ అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా పలు గ్రామాల ప్రజలు తమ సమస్యల్ని చైర్మన్ కి విన్నవించుకున్నారు కొన్ని సమస్యల్ని చైర్మన్ అక్కడికక్కడే పరిష్కరించారు ఇంకేమైనా వినియోగదారుల సమస్యలు ఉంటే జిల్లాలో ఉన్నత అధికారుల పరిష్కార వేదికలో సమస్యలు పరిష్కరించుకోవచ్చని ఆయన ఈ లోకల్ కోర్టు ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా సూపరిండెంట్ మధుసూదన్ రావు హాజరయ్యారు ఇంకా ఈ సమావేశంలో కే రమేష్ నెంబర్ టెక్నికల్ రౌతు చరణ్ దాస్ మెంబర్ ఫైనాన్స్ గారు ఎం రామారావు ఇండిపెండెంట్ మెంబర్ గారు హన్మకొండ టౌన్ డి ఈ జీ సాంబ రెడ్డి, హసన్పర్తి ఏడిఈ అశోక్,హసన్పర్తి ఏఈ శిరీష్ కుమార్,చింతగట్టు రూరల్ ఏఈ తరుణ్ కుమార్, చింతగట్టు టౌన్ ఏఈ సత్యనారాయణ, మరియు తదితరులు వినియోగదారులు సిబ్బంది అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

## నూతన ఎమ్మెల్సీలకు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి




**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 07 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణ శాసన మండలిలో నూతన సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన అద్దంకి దయాకర్ , నెల్లికంటి సత్యం మరియు కేతావత్ శంకర్ నాయక్ లకు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరై ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , దూదిళ్ళ శ్రీధర్ బాబు తదితర నాయకులు పాల్గొన్నడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ రెడ్డి ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన నేతలకు పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు.

## వేరుశనగ రైతులను నట్టేట ముంచుతున్నఅధికారులు





**కల్వకుర్తి.ఏప్రిల్ 7 మన వార్తా ప్రతినిధి**

**-క్వింటాలుకు వదిహేను వందలంట.రైతుల పేరు వ్యాపారుల జోరు...**

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోనేషనల్ కో ఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ సౌజన్యంతో , తెలంగాణ రాష్ట్ర సహకార మార్కెటింగ్ సమాఖ్య ఆధ్వర్యంలో రైతుల నుండి వేరుశనగ పంటను కొనుగోలు చేయడానికి అధికారులకు చేతులు తడపాలని అప్పుడే వేరుశనగ కొనుగోలు చేస్తామని లేకుంటే కొనేదే లేదని అధికారులు కరాకండిగా వేరుశనగ రైతన్నలకు చెప్పున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు.కాగా రైతుల చేతిలో డబ్బు చూస్తే మట్టిని సైతం బస్తాలలో నింపుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారమే 65% పైనే అవుటన్ ఉన్నట్టుగా పత్రాలకు రాజముద్ర పడుతుందని, రైతు చేతులు ఖాళీ కనిపిస్తే 70% అవుటన్ ఉన్న వేరుశనగకు కూడా 40 శాతం అవుటన్ వస్తుందని, నాణ్యత లేదని పలు కొంటె సాగులు పెడుతూ రైతులు పండించిన వేరుశనగ ను తిరస్కరిస్తున్నట్లు రైతులు ఆవేదనతో ఆరోపిస్తున్నారు. పట్టణ పరిధిలోని వివిధ గ్రామాల వ్యాపారస్తుల నుండి అధికారులు చేతులు తడుపుకొని రైతుల పేర్ల మీద కొనుగోలు చేస్తున్నట్లు కూడా బహిరంగంగానేఆరోపిస్తున్నారు.వేరుశనగ చివరి దశకు చేరుకున్న సమయంలో ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుపడుతూ రైతుల బాగు కోసమా లేదా అధికారుల సంపాదనకా అనే ప్రశ్న వెలువబడుతుంది. అధికారుల నిర్లక్ష్యంతో మూడు ట్రాక్టర్లలో మూడు రోజులుగా వేరుశనగ మార్కెట్ యార్డులో ములుగుతుందని పట్టించుకునే నాధుడే లేరని అన్నదాత ఆక్రోషిస్తున్నారు.పాసింగ్ అధికారి మాత్రం ఎవరికీ చిక్కడు దొరకడు అనే చందంగానే ఎప్పుడు వస్తాడో ఎప్పుడు వెళ్తాడో తెలవదని ఆయన ఎక్కడ ఉన్న సంగతి కూడా వారి సీఈఓ కే తెలియట్లేదని ఆయన కూడా అనడం విశేషం.ఈ ఆరోపణలపై సింగిల్ విండో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ను వివరణ కోరగా అది నిజమేనని మా దృష్టికి కూడా రావడంతో ఏవో కు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.ప్రస్తుతం రైతుల నుండి ఎలా సేకరిస్తారని ప్రశ్నించగా వేరే అధికారి వచ్చేవరకు ఎలాంటి కొనుగోలు చేయట్లేదని ఆయన అన్నారు.వేరుశనగ కొనుగోలు మా ప్రమేయం ఏమీ ఉండదని అధికారి నిబంధనలను పాటించి అన్ని పత్రాలు సరిచూసి మాకు ఇస్తేనే మేము గోదాములో భద్రపరిచే వరకే మా బాధ్యత అని తెలిపారు. కాగా వారి కార్యాలయం ముందు వేరుశనగను తూకం చేస్తుండడంతో మీకు సంబంధం లేదన్నారని ఎలా తూకం చేస్తున్నారని ప్రశ్నించగా అధికారికంగా పాసింగ్ చేశారని సమాధానం ఇవ్వడంతో పాసింగ్ చేసే అధికారి కనబడటం లేదని మీరే చెప్పారు కదా అని ప్రశ్నించగా మధ్యాహ్నం నుంచి కనపడటం లేదని ఈ వాహనంలో ఉన్న వేరుశనగ మాత్రం పాసింగ్ చేసి వెళ్లారని అదే విషయం మీకు తెలిపామని మాట మార్చడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.సింగిల్ విండో కార్యాలయం ముందు వెంకటాపూర్ గ్రామానికి చెందిన డైరెక్టర్ వి ప్రత్యేకంగా తూకం వేయడం వెనక మతలబు ఎంటో తెలియాల్సి ఉంది.పాసింగ్ అధికారికి చరవాణి ద్వారా సంప్రదించగా రెండు గంటల క్రితమే ఆయనను వేరే కార్యాలయానికి బదిలీ చేశారని చెప్పడం కొసమెరుపు.

## వైభవంగా పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం



**కడ్తాల్.ఏప్రిల్ 7 మన వార్తా ప్రతినిధి**

**-కళ్యాణానికి హాజరైన డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా..**

కడ్తాల మండల కేంద్రంలో సోమవారం విశ్వకర్మ చేతివృత్తుల సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమ్మల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణానికి ముఖ్యఅతిథిగా డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా పాల్గొని ప్రత్యేకంగా పూజలు చేశారు. అనంతరం గంప వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి (వీరప్పయాచార్యులు) ( సా.శ.1608-సా.శ.1693) సాంధ్రసింధు వేదమనుపేర ప్రఖ్యాతి గాంచిన కాలజ్ఞానాన్ని బోధించిన మహా యోగి అని కొనియాడారు. ఆత్మజ్ఞాన ప్రబోధకులు, కాళికాంబ సప్తశతి, వీరకాళికాంబ శతకాలద్వారా ప్రపంచానికి తత్త్వబోధ చేసిన జగద్గురువు అని ఆయన అన్నారు. వైఎస్ఆర్ జిల్లా లోని కందిమల్లయ్యపల్లెలో చాలాకాలం నివసించి కాలజ్ఞానం రచించి సా.శ. 1693లో సజీవ సమాధి నిష్ఠనొందినారనీ గుర్తు చేశారు. శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామివారి వలన ప్రసిద్ధి పొందుట చేత కందిమల్లయ్యపల్లె తర్వాతి కాలములో బ్రహ్మంగారిమఠంగా ప్రసిద్ధి చెందినది అని ఆయన అన్నారు. ప్రపంచంలో ఏ వింత జరిగిన ఇది వీరబ్రహ్మేంద్రస్వామివారు తన కాలజ్ఞానంలో ఆనాడే చెప్పడం జరిగిందని ప్రజలు గుర్తుకు తెచ్చుకుంటూ ఉంటారన్నారు. కాలజ్ఞానంలో చెప్పినవన్నీ జరిగాయి..? జరుగుతున్నాయనీ గంప వెంకటేష్ గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ చేతివృత్తుల సేవా సంఘం అధ్యక్షుడు లక్ష్మాచారి, మండల బి.ఆర్.ఎస్ మహిళా సంఘం అధ్యక్షురాలు వాణిశ్రీ, కొండ్రి గాని బోడు తాండ మాజీ ఉపసర్పంచ్ శ్రీను, సంఘం సభ్యులు యాదయ్య చారి, బ్రహ్మయ్య, లింగాచారి, మురళి, శివలింగం, మహేష్, రమేష్, రామకృష్ణ, నాగరాజు, గణేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



**-ప్రజావాణికి 35 దరఖాస్తులు...**

**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్...**

**ములుగు ఏప్రిల్ 7 మనవార్త**

పెండింగ్ లో ఉన్న ప్రజావాణి అర్జీలను వచ్చే వారంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 35 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారు.అట్టి అర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను అయన ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో 35 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 12,గృహ నిర్మాణ శాఖకు 02, పెన్షన్ 03,ఉపాధి కల్పనకు 01,ఇతర శాఖలకు సంబంధించినవి 17 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవానికి రావలసిందిగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ఆహ్వానం



**వేములవాడ , ఏప్రిల్ 07 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామంలో వైభవంగా నిర్వహించే శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను రావాల్సిందిగా కోరుతూ దేవస్థాన కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా కళ్యాణ మహోత్సవానికి సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎదురుగట్ల మాజీ సర్పంచ్ సోయినేని కరుణాకర్, ఆలయ ఛైర్మెన్ సంపేట గంగరాజు, వైస్ చైర్మన్లు పొన్నం బాలయ్య, నరేడ్ల రాఘవరెడ్డి, కమిటీ సభ్యులు కోడెం గంగాధర్, పొన్నం మల్లేశం, సోయినేని రాజు, పొన్నం నాగేందర్ ఆలయ అర్చకులు కార్తీక్, జీవన్, వకులభరణం శ్రీనివాస్,వంగపల్లి మల్లేశం బండ శ్రీనివాస్ సంఘు స్వామి పొన్నం రాజేశం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోకు పంచాయతీ కార్యదర్శుల వినతి



**శంకరపట్నం:ఎప్రిల్ 07(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ.. గ్రామాల్లో సర్పంచ్ ల పదవీకాలం ముగియడంతో పంచాయతీ కార్యదర్శులకు అదనపు బారం పడుతుందని ఆవేదన వెల్లబుచ్చారు.వేసవికాలంలో నీటి నిర్వహణ మరియు పైప్ లైన్ మరమ్మతులు,ఉపాధి హామీ పనుల నిర్వహణ,ఇందిరమ్మ ఇండ్లు,రాజీవ్ వికాసం,ఇంటి పనుల వసూలు తదితర పనుల భారం పడుతుందని,ఈ రేషన్ కార్డు సర్వేపై మినహాయింపు కల్పించాలని కోరుతూ.. ఎంపీడీవో కు వినతిపత్రం అందజేసినట్లు పంచాయతీ కార్యదర్శులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## వారంలోగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య..**

**హనుమకొండ జిల్లా ఏప్రిల్ 07(మనవార్త ప్రతినిధి):** జిల్లాలోని అన్ని మండలాల పరిధిలో ని 150 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వారంలోగ ప్రారంభించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించిన రూట్ మ్యాపును తయారుచేసి వెంటనే అందించాలన్నారు. జిల్లాలో ఇప్పటికే కొన్ని కొన్నిచోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యాయని, మిగతా వాటిని కూడా వారంలోగా ప్రారంభించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యపు సంచులు సరిపోను నిల్వ ఉంచాలని, ధాన్యము తూచే కాంటాలు సరిగా ఉన్నాయా లేదా అని ముందే చూసుకోవాలన్నారు. ధాన్యంలో తేమశాతం లేకుండా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద తేమశాతాన్ని కొలిచే మాశ్చరైజర్ మిషన్ తప్పనిసరిగా ఉండాలన్నారు. టార్పాలిన్ కవర్లు కూడా ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద సిద్ధంగా ఉంచాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో పేమెంట్స్ జరగాలని అన్నారు. క్రమ పద్ధతిలో రైతులకు కూపన్లు అందజేయాలని, వాటి ప్రకారంగానే కొనుగోలు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 30 వేల గిరిజన యువతి యువకులను దగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం




**కడ్తాల్. ఏప్రిల్ 7. మన వార్త ప్రతినిధి.**

**-పెండింగ్ లో ఉన్న 219 కోట్ల ట్రైకార్ సబ్సిడీ రుణాలు తక్షణమే విడుదల చేయాలి ..**

**-కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దసరత్ నాయక్..**

లంబాడి హక్కుల పోరాట సమితి మరో పోరాటానికి సిద్ధమయింది. 2019-21 సంవత్సరానికి గాను ట్రైకార్ లో ఉన్న 219 కోట్లను వెంటనే మంజూరు చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించాలని సోమవారం గిరిజన సంఘాలు చలో గిరిజన సంక్షేమ భవన్ పిలుపునిచ్చాయి. ఇందుకుగాను లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ ను కడ్తాల్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ గిరిజనులకు రావలసిన పెండింగ్ బకాయిలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస్ పేరుతో కొత్త పథకాన్ని ప్రారంభించి హడావిడి చేస్తుందని మండిపడ్డారు.గత ప్రభుత్వం ట్రైకార్ సంస్థ ద్వారా 2019-21 సంవత్సరంల్లో గిరిజన యువతి యువకుల నుండి వేలాది దరఖాస్తులు స్వీకరించి అందులో నుండి 30 వేల మందిని లబ్ధిదారులుగా గుర్తించిందని తెలిపారు.వారి ఖాతాల్లో జమ చేయడానికి 219 కోట్ల రూపాయల చెక్కును రెడీ చేసి ఆర్థిక శాఖకు పంపిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెంటనే పెండింగ్ బిల్లులు ఇస్తామని హామీ ఇవ్వడంతో సంతోషపడ్డారని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాస్ పేరుతో 30 వేల మంది గిరిజన యువతి యువకులను మోసం చేసే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు.

## కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య ను పరామర్శించిన ఎమ్మెల్సీ యాదవ రెడ్డి



**గజ్వేల్ ఏప్రిల్ 07 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య మాతృమూర్తి అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు సోమవారం విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, తాజా మాజీ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు వారితో పాటు తాజా మాజీ జడ్పీటీసీ పంగ మల్లేశం,నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, కైలాస ప్రభాకర్, ఆదిమూలం నారాయణ,లయన్స్ క్లబ్ సభ్యులు,వివిధ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు